


www.manavaarthamirror.com

# మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సంపుటి 02 — సంచిక 125 — రంగారెడ్డి — మంగళవారం 29 సెప్టెంబర్ 2026 — ఎడిటర్ :శ్రీధర్‌యాదవ్ — పేజీలు :8 — వేల:4/రూ

## పట్టాలు ఎక్కిన తొలి ఎల్ఎన్‌జీ రైలు

**- డీజిల్‌కు ప్రత్యామ్నాయంగా డ్యూయల్ ఫ్యూయల్ సాంకేతికత**




ఎల్ఎన్‌జీడీజిల్ డ్యూయల్ ఫ్యూయల్ డెము రైలు ఆదివారం పట్టాలెక్కింది. చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసీఎఫ్) ఈ రైలును అభివృద్ధి చేసింది. గుజరాత్‌లోని సబర్మతి రైల్వే స్టేషన్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా జెండా ఊపి రైలును ప్రారంభించారు.

మిగతా2లో...

## యూపీలో భారీ వర్షాలు.. 56 మంది మృతి

**- పలు జిల్లాల్లో వరద పరిస్థితి.. వెయ్యికి పైగా ఇళ్లకు నష్టం**



ఉత్తరప్రదేశ్‌లో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షాలు, ఈదురుగాలులకు సంబంధించిన ఘటనల్లో శుక్రవారం నుంచి 56 మంది మృతి చెందగా, 46 మంది గాయపడ్డారు. భారీ వర్షాలతో రహదారులు, గ్రామాలు నీట మునిగాయి. చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

మిగతా2లో...

## ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ విధానం: మోదీ

**- సర్జికల్ స్ట్రైక్స్‌కు పదేళ్లు.. ఉగ్రవాదానికి దీటైన సమాధానం ఇస్తామని స్పష్టం**



భారత్ 'జీరో టాలరెన్స్' విధానాన్ని అనుసరిస్తోందని మోదీ స్పష్టం చేశారు. భారత్‌ను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాద చర్యలకు పాల్పడితే బలమైన, నిర్ణయాత్మక సమాధానం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం

మిగతా2లో...

# ఏపీ వార్డు సచివాలయ ఉద్యోగులకు పదోన్నతులు

**- మిగులు పోస్టుల సర్దుబాటుతో 815 జూనియర్ అసిస్టెంట్ పోస్టుల కల్పన**



సచివాలయ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. అర్హత కలిగిన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించేందుకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 244 ద్వారా వార్డు సచివాలయ సిబ్బందికి పదోన్నతి అవకాశాలను మరింత సులభతరం చేసింది. వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న అర్హత కలిగిన వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలకు కొత్తగా సృష్టించిన జూనియర్ అసిస్టెంట్ పోస్టుల్లో పదోన్నతులు కల్పించనున్నారు. మిగులు పోస్టులను సర్దుబాటు చేయడం ద్వారా మునిసిపల్

మిగతా2లో...




## 'సర్'ను రద్దు చేయండి

**ఎన్నికల సంఘం పనితీరుపై దర్యాప్తునకు ఆదేశించండి**

**సీజేఐకి 2 వేల మందికి పైగా పౌరుల బహిరంగ లేఖ**

చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై విచారణ జరిపించాలని కోరుతూ 2 వేల మందికి పైగా పౌరులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విద్యావేత్తలు, న్యాయవాదులు, మాజీ అధికారులు, సామాజిక కార్యకర్తలు,

మిగతా2లో...

## భూ ఆరోపణలపై శ్వేతపత్రం విడుదల చేయాలి: కేటీఆర్

**● 8 వేల ఎకరాల వ్యవహారంపై ఆధారాలు బయటపెట్టాలి.. సిరిసిల్ల పర్యటనలో రాజకీయ విమర్శలకు కాకుండా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్**



సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీ రామారావు (కేటీఆర్) ఆయనకు బహిరంగ లేఖ రాశారు. సిరిసిల్లలో 8 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందన్న ఆరోపణలపై ప్రభుత్వం పూర్తి వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికే 2,400 ఎకరాలను స్వాధీనం చేసుకున్నట్లు చెబుతున్న నేపథ్యంలో ఆ భూములకు సంబంధించిన మండలం, గ్రామం, సర్వే నంబర్లు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలను

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిరిసిల్ల పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,

మిగతా2లో...




## ఆర్టీఐ పరిధి నుంచి శాంతిభద్రతల విభాగం తొలగింపు

**- వివాదం నేపథ్యంలో ఉత్తర్వులు ఉపసంహరించుకున్న తమిళనాడు ప్రభుత్వం**

లో పబ్లిక్ (శాంతిభద్రతలు) విభాగాన్ని సమాచార హక్కు చట్టం పరిధి నుంచి మినహాయిస్తూ సెప్టెంబరు 21న జారీ చేసిన ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉపసంహరించు కుంది. ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 24(4) కింద శాంతిభద్రతల విభాగాన్ని 'ఇంటెలిజెన్స్ అండ్ సెక్యూరిటీ ఆర్గనైజేషన్'గా పేర్కొంటూ మినహాయింపు ఇచ్చారు. దీనిపై పలు వర్గాల నుంచి విమర్శలు రావడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఈ విభాగం మత,

మిగతా2లో...

## నవంబర్ 19న ఇందిరమ్మ భీమా పథకం ప్రారంభం

**-రూ.5 లక్షల బీమా సౌకర్యం.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



రాష్ట్ర ప్రజలకు మరింత భద్రత కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. నవంబర్ 19న ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించే 'ఇందిరమ్మ భీమా' పథకాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ బూత్ స్థాయి ఏజెంట్ల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. రాష్ట్రంలోని 1.06 కోట్ల కుటుంబాలకు నెలకు ఆరు కిలోల చొప్పున ఉచిత సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని

మిగతా2లో...

## 33 జిల్లాల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**- వచ్చే ఏడాది 2.5 లక్షల మందితో గిన్నిస్ రికార్డు లక్ష్యం**




2లో

## ఈసీపై కాంగ్రెస్ ఆరోపణలను కిషన్‌రెడ్డి ఖండించారు

**- రాహుల్ గాంధీ వ్యాఖ్యలు రాజ్యాంగ సంస్థలపై నమ్మకాన్ని దెబ్బతీసేలా ఉన్నాయంటూ విమర్శ**



2లో

# లార్డ్స్ హై స్కూల్ విద్యార్థుల ఘన విజయం



**బాలాపూర్, మన వార్త మిర్రర్ :**తెలుగు జానపద, సంప్రదాయ గీతాల గ్రూప్ సింగింగ్ పోటీలలో లార్డ్స్ హై స్కూల్, జిల్లెలగూడ విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.భారత్ వికాస్ పరిషత్ (బీవీపీ ) తెలంగాణ ప్రాంత్, ఎల్.బి. నగర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో లార్డ్స్ హై స్కూల్‌కు చెందిన 6, 7, 8 తరగతుల విద్యార్థులతో కూడిన జూనియర్స్ బృందం పాల్గొని అద్భుతమైన ప్రతిభను కనబరిచి తెలుగు జానపద గీతాలు, తెలుగు సంప్రదాయ గీతాల విభాగంలో ప్రథమ బహుమతి కైవసం చేసుకుంది.ఈ సందర్భంగా లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్ధాల బీరప్ప విజేతలను అభినందిస్తూ, “విద్యార్థులు చదువుతో పాటు మన తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించే కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయం. తమ ప్రతిభను చాటుతూ ప్రథమ బహుమతి సాధించడం ఎంతో సంతోషకరం. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి” అని ఆకాంక్షించారు.వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల సమిష్టి కృషి, సాధన, క్రమశిక్షణకు ఈ విజయం నిదర్శనమని పేర్కొంటూ వారిని అభినందించారు.డైరెక్టర్ శ్రీమతి సిద్ధాల శ్రీలత మాట్లాడుతూ, తెలుగు జానపద, సంప్రదాయ గీతాల ద్వారా మన సంస్కృతి గొప్పతనాన్ని విద్యార్థులు చాటిచెప్పడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు శిక్షణ అందించిన ఉపాధ్యాయులను కూడా ఆమె అభినందించారు.ప్రిన్సిపాల్ ఎం .ఎల్ . మరియన్ మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, ఈ విజయం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థుల సమిష్టి కృషికి నిదర్శనమన్నారు. విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విజేతలైన విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ప్రపంచ పర్యాటక దినోత్సవం ను పురస్కరించుకొని తాజ్ పూర్ గ్రామంలో పర్యాటక ప్రదేశాల్లో స్వచ్ఛభారత్

**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి**భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామం లో సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామప్రజలు, గ్రామపంచాయతీ పాలకవర్గం భాగస్వామ్యంతో తాజ్ పూర్ గ్రామంలో ప్రముఖ దేవాలయం ఎంతో మంది భక్తులు సందర్శించే అతి పురాతన పుణ్యక్షేత్రం శ్రీ శ్రీ శ్రీ త్రిలింగేశ్వర స్వామి వారి దేవాలయం ఈ పవిత్ర దేవాలయం ప్రత్యేకత ఇక్కడ ప్రవహించే శామీర్ పేట వాగు తూర్పు నుండి పడమర కు ప్రవహిస్తుంది. ఈ వాగులో స్నానమాచరించి ఆ స్వామి వారిని దర్శించుకుంటే భక్తులకు కోరుకున్న మొక్కులు నెరవేరుతాయన్న నమ్మకం. కార్తీక పౌర్ణమి రోజు జరిగే ఉత్సవాలకు వేల సంఖ్యలో భక్తులు హాజరయ్యే ఈ దేవాలయ పరిసరాలను ఎప్పటికప్పుడు సర్పంచ్ శుభ్రం చేయించడం జరుగుతుంది...అందులో భాగంగా ఈ రోజు ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం ద్వారా పారిశుధ్య సిబ్బంది తో శుభ్రం చేయించడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.పర్యాటక ప్రాంతాల అందం మనం ఉంచే పరిశుభ్రత లోనే ఉంది అని,పర్యాటకులు వస్తారు పోతారు కాని మన పర్యాటక స్థలాల స్వచ్ఛత శాశ్వ తంగా ఉండాలి అన్నారు. స్వచ్ఛతా హి సేవా 2026 స్వచ్ఛతా కార్యక్ర మాల్లో గ్రామ ప్రజలంతా కలిసి పాల్గొనాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నర్సింగ్ రావు,ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు, యువత,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# దశదిన కార్యక్రమానికి హాజరైన- ఐటిపాముల విజయ్ కుమార్



**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి**సంస్థాన్ నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ బావ దశదిన కర్మ కార్యక్రమం పుట్టపాకలోని (ఎస్ వి ఎల్) గార్డెన్స్‌లో సోమవారం ఘనంగా జరిగింది.?ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బిసి చేతివృత్తుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఐటిపాముల విజయ్ కుమార్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ తీవ్ర సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ తో పాటు, తెలంగాణ ఉద్యమకారులు, తెలంగాణ జాతి వృత్తుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఐటిపాముల విజయ్ కుమార్, పుట్టపాక చేనేత కార్మికుల సంఘం అధ్యక్షుడు వర్కాల వెంకటేశం, ప్రత్యేకంగా హాజరై నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు తెలంగాణ ఉద్యమకారులు, చేనేత కార్మిక సంఘాల నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు , బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన - జిల్లా ఎస్పీ

**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీకి నేరుగా వివరించారు. ప్రజలు అందించిన అర్జీలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రతి ఫిర్యాదును చట్టపరిధిలో, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం కలిగేలా వారి సమస్యలపై త్వరితగతిన స్పందించాలని తెలిపారు.ప్రజలు తమ సమస్యలను పోలీస్ అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు.ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది.అని జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ తెలిపారు.



# వైద్య విద్యార్థికి ఈ టి సి ఏ చేయూత

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 28**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన వైద్య విద్యార్థిని కనికరపు అంజలి చదువుకు దుబాయ్ లోని ఈ టి సి ఏ వ్యవస్థాపక అధ్యక్షులు పి చర్ల కిరణ్ కుమార్ సంఘ సభ్యులు స్పందించి సోమవారం అంజలి గ్రామానికి తరలివచ్చి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ అంజలి భవిష్యత్తులో ఖర్చులు సైతం భరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఈ టి సి ఎస్ సభ్యులను కిరణ్ కుమార్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉప సర్పంచ్ సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వాసరీ రవి, వెంకటేశ్వర్లు, బిజెపి మండల అధ్యక్షులు ఆకుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రులకు బీజేపీ పిలుపు

## -- బీజేపీ పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబీదేవ్

**కల్వకుర్తి, సెప్టెంబర్ 28 వార్త మిర్రర్ ప్రతినిధి:-** అర్హత కలిగిన పట్టభద్రులు ఫారం--18 ద్వారా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబీదేవ్ సూచించారు.తెలంగాణ శాసనమండలిలోని పట్టభద్రుల నియోజకవర్గాల ఓటరు జాబితా పునఃసిద్ధీకరణకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైందని తెలిపారు. 2026 నవంబర్ 1 నాటికి పట్టభద్రులై, కనీ సం మూడేళ్లు పూర్తయిన వారు ఓటు నమోదుకు అర్హులని పేర్కొన్నారు. సాధా రణ శాసనసభ, లోక్‌సభ ఎన్నికల ఓటరు జాబితాల మాదిరిగా పట్టభద్రుల నియోజక వర్గాల ఓటరు జాబితా శాశ్వతంగా ఉండదని, గతంలో ఓటు హక్కు ఉన్నవారు సైతం తప్పనిసరిగా కొత్తగా ఫారం--18 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అర్హులైన పట్టభద్రులు ఎన్నికల ప్రధాన అధికారి వెబ్‌సైట్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు.నిర్ణీత గడువులోగా ఫారం--18 సమర్పించి ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని గన్నోజు బాబీదేవ్ పట్టభద్రులను కోరారు.



# వినయ్ కుమార్‌కు ఆర్థిక భరోసా :గోలి శ్రీనివాసరెడ్డి



**కల్వకుర్తి, సెప్టెంబర్ 28, వార్త మిర్రర్ ప్రతినిధి:** జిల్లెల్ల గ్రామానికి చెందిన గుమ్మకొండ వినయ్ కుమార్ అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ కుటుంబ సభ్యులను ఓదార్చి, చికిత్స కోసం ఆర్థిక సాయం అందించారు. అధైర్యపడవద్దని, అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెల్దండ మండల మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పుట్ట రామ్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, జిల్లా నాయకులు నాగులు నాయక్, మాజీ సర్పంచులు అంజి నాయక్, ఎముక జంగయ్య,మాజీ ఉపసర్పంచ్ పాండ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ నర్సింహ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగయ్య, సీనియర్ నాయకులు ప్రసాద్, వెంకటయ్య, పోలె అశోక్, వార్డు సభ్యులు ముత్యాల నరేష్, సునీత ఆనంద్, పాపా, మట్ట శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు, బీఆర్ఎస్ యువ నాయకులు ముత్యాల రమేష్, బర్కం గణేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అరుణోదయ విమలక్క కు తన చిత్రపటాన్ని అందించిన- ఆర్టిస్ట్ మందుగుల శ్రీనివాస్

## - చిత్రపటాన్ని సభలో అందరికీ చూపించి తనకు జీవితాంతం గుర్తుండిపోయే అనుభూతి అని అన్నారు - విమలక్క




**హైదరాబాద్ మన వార్త మిర్రర్ ప్రతినిధి**హైదరాబాద్ ఆర్టీసీ ఎక్స్ రోడ్ భాగ్ లింగంపల్లి కళ్యాణ కమ్యూనిటీ హాల్లో జరుగుతున్న బహుజన బతుకమ్మ అరుణోదయ విమలక్క 50 సంవత్సరాల సంస్కృతిక ప్రయాణం 50 గంటల ప్రజా కళా జాతరలో పెన్సిల్ తో వేసిన విమలక్క చిత్రపటాన్ని అందించిన సంస్థాన్ నారాయణపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ పెన్సిల్ ఆర్టిస్ట్ మందుగుల శ్రీనివాస్. వేదిక ఏదైనా.! ప్రముఖులు ఎవరైనా.! సందర్భాన్ని తన కళా గా మార్చుకుని పెన్సిల్ ఆర్ట్ తో వారి చిత్రపటానికి వేసి అందించడంలో తనకు తానే సాటి, కెసిఆర్ నుంచి కేటీఆర్ వరకు గద్దర్ నుంచి నేటి విమలక్క వరకు అనేక ప్రజా కళాకారుల, ప్రజా ప్రతినిధుల, ఎంపీలు, ఎమ్మెల్యేల, ప్రముఖ సినీ నటుల, పలువురి సామాజికవేత్తల, పాత్రికేయుల చిత్రపటాలను పెన్సిల్ ఆర్ట్ తో అద్భుతంగా వేసి వారికి అందించడం మందుగుల శ్రీనివాస్ ప్రత్యేకత వారి అభిమానాని అభినందిద్దాం.! వారి కళ కి మద్దతునిద్దాం.!

## తమ్ముడు శ్రీనివాస్ ఎంతో అభిమానంతో గీసిన నా చిత్రం అద్భుతంగా ఉంది- విమలక్క

నాపై అభిమానంతో మందుగుల శ్రీనివాస్ పెన్సిల్ ఆర్ట్ తో అత్యంత అద్భుతంగా నా ఫోటో చిత్రీకరించి ఎంతో నైపుణ్యంతో సహజత్వం ఉట్టిపడేలా గీసిన తమ్ముడు శ్రీనివాస్ ని అభినందిస్తున్నానని అన్నారు. అనంతరం విమలక్క తన చిత్రపటాన్ని సభలో అందరికీ చూపించి తనకు జీవితాంతం గుర్తుండిపోయే అనుభూతి అని ఆమె పేర్కొన్నారు

# దేశభక్తికి, ధైర్యానికి ప్రతిరూపశీ భగత్ సింగ్

**- భారత సురక్షా సమితి ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ జయంతి**



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 28** భగత్ సింగ్ జయంతి సందర్భంగా సోమవారం రోజు భారత్ సురక్షా సమితి నాయకులు తహసిల్ చౌరస్తా కు సమీపంలో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సామాజిక సమరసత వేదిక కరీం నగర్ విభాగ సంయోజక్ చిట్ల గంగాధర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అక్కిన పల్లి కాశీనాథం మాట్లాడుతూ భగత్ సింగ్ ధైర్యానికి దేశభక్తికి ప్రతిరూపమని, యువతరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. భగత్ సింగ్ పుట్టడమే దేశభక్తి కలిగిన విప్లవ వీరుల కుటుంబంలో జన్మించాడని పేర్కొన్నారు. మరణానికి ముందు కూడా తన కళ్ళలో దేశభక్తిని నింపుకున్న ధీరుడని, 23 ఏళ్ల చిన్న వయసులోనే దేశ స్వాతంత్రం కోసం ఉరి ఉరికంబాన్ని ముద్దాడిన విప్లవ వీరుడని, ఆంగ్లేయుల నుండి స్వాతంత్రమే కాదు దోపిడీ లేని సమ సమాజం కావాలని ఆకాంక్షించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అక్కినపల్లి కాశీనాథం, కార్యదర్శి సింగం గంగాధర్, గాదసు భూమన్న, కొత్తకొండ బాలన్న పాల్గొన్నారు.

# జాతీయ భాషలో ప్రతిభ కనబర్చిన విద్యార్థి



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 28**ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా రాయికల్ మండల స్థాయి లో నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన పోటీలలో హిందీ భాష లో వ్యాసరచన చేసి ద్వితీయ బహుమతి సాధించిన మైతాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి కృపాకర్ ను ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు వేముల మధు, అంతడుపుల గంగారాజం, కొండూరి రజినీకాంత్, సిద్దె గంగారాజం, ఎర్ర శ్రావ్య లు సోమవారం అభినందించారు. అందరు విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్ భాషల పోటీలలో పాల్గొనగా మైతాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి కృపాకర్ మాత్రమే హిందీ భాష లో ఉపన్యాస, వ్యాసరచన పోటీలలో పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎస్ఎఫ్ జాతీయ మహాసభ ను విజయవంతం చేయండి..

**ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ**



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 28**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న గారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎమ్మెస్ ఎఫ్ కమిటీల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 6 న ఉస్మానియా యూని వర్సిటీ వేదికగా జాతీయ మహాసభ నిర్వహిస్తున్నట్టు ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని, విద్యార్థుల హక్కులు మరియు సామాజిక న్యాయం కోసం ఎమ్మెస్ ఎఫ్ కమిటీ లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెస్ ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రీద్దిశర్మ జన్మదినం సందర్భంగా 300 మంది అనాధ చిన్నారులకు అల్పాహార వితరణ.!

**రిద్దిశర్మ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన- అనాధ పాఠశాల విద్యార్థులు, సమితి సభ్యులు**



**వనస్థలిపురం మన వార్త మిర్రర్ ప్రతినిధి**వనస్థలిపురం లోని అనాధ పాఠశాల విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో చిన్నారి "రీద్ది శర్మ" జన్మదినోత్సవం సందర్భంగా 300 మంది అనాధ పాఠశాల విద్యార్థులకు అల్పాహార విత్తరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కృష్ణ గోపాల్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పలు అవార్డుల గ్రహీత డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ మీ ఇంట్లో నీ శుభకార్యాల్లో ఆ శుభకార్యాల్లో సందర్భం ఏదైనా. అనాధ పాఠశాల విద్యార్థులకు, ఓల్డ్ ఏజ్ హోమ్ వృద్ధులకు, నిరుపేద బస్తి కాలనీ వాసులకు, స్లం ఏరియాలోని నిరుపేదలకు, ఒక్క పూట వారి కడుపు నింపడానికి మీ ఇంట్లో సెలబ్రేషన్ పురస్కరించుకొని వారికి ఆసరాగా నిలవాలని తెలిపారు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్

# ఉత్తమ భాషోపాధ్యాయులకు ఘన సన్మానం

**- ఆర్.యు.పి.పి.టి.ఎస్, సన్మానం, భగవద్గీతల ప్రధానం...**



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 28**జిల్లా స్థాయి, మండల స్థాయి ఉత్తమ భాషోపాధ్యాయ అవార్డు లు పొందిన హిందీ భాషోపాధ్యాయులకు ఆర్.యు.పి.పి.టి.ఎస్ రాయికల్ మండల, జిల్లా శాఖ పక్షాన ఘనంగా సన్మానించి భగవద్గీతలను ప్రధానం చేసారు. సోమవారం రాయికల్ మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లేక్ సమావేశం ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్బంగా విరామ సమయంలో హిందీ సబ్జెక్టు లో జిల్లా స్థాయి అవార్డు పొందిన జాదవ్ వసంతరావు, తిరుకోవెల నారాయణ, మండల స్థాయి అవార్డులు పొందిన మాృకల శంకరయ్య, శీలలం పద్మజ, వడ్లకొండ ధనలక్ష్మి, షాజిద్ రిహానా లకు రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ (ఆర్.యు.పి.పి.టి.ఎస్) జగిత్యాల జిల్లా, రాయికల్ మండల శాఖల పక్షాన జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, మండల అధ్యక్షులు మోర నరహరి లు, కాంప్లెక్స్ హిందీ భాషోపాధ్యాయులు ఘనంగా శాలువాలతో సత్కరించి, భగవద్గీత ప్రదానం చేసారు. ఈ సం దర్బంగా వారు ఉత్తమ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తు లో రాష్ట్ర, జిల్లా స్దాయిలో మరిన్ని అవార్డు లు జాతీయభాష అభివృద్ధికి దోహదపడాలని, జాతీయ భాష జాతీయభావాలను పెంపొందిస్తుందని, హిందీ ఉపాధ్యా యులు ఆదిశగా ప్రయత్నం చేయాలని, ఈదేశంలో ఉన్నవారందరు ఈ భూమి నా తల్లి నేను భూమి పుత్రుండను అనే భావన తో మాతృభూమి పట్ల దేశ భక్తి భావన కలిగి వుండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో రిసోర్స్ పర్సన్స్ యం.డి సయిాద్ పాషా, మేన్నేని నీలిమ, రాపర్తి నర్సయ్య, బొంగోని మల్లయ్య, రంగు రమేష్, ఆర్.నగేష్, ఎ.గంగాధర్, రాజేశం, కె. యశోద, గోసికొండ సుజాత, మాదాసు రమ, బి.రాధ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్ లైనస్ తో క్యాన్సర్ కు మెరుగైన చికిత్స

**- యశోద ఆసుపత్రి కన్సల్టెంట్ రేడియేషన్ అంకాలజిస్ట్ వైద్యులు మణిదీప్ పెద్ది -**



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబరు 28:**క్యాన్సర్ రోగులకు మరింత కచ్చితమైన, సురక్షితమైన రేడియేషన్ చికిత్స అందించేందుకు ఎంఆర్ లైనస్ సాంకేతికత దోహదపడుతోందని యశోదా హాస్పిటల్స్ హైటెక్ సిటీ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ మణిదీప్ పెద్ది తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఓ హోటల్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాటాడారు. ఎంఆర్ఐ, లీనియర్ యాక్సిలరేటర్ సాంకేతికతలను ఒకే యంత్రంలో కలిపిన ఎంఆర్ లైనస్ తో ప్రతి చికిత్సకు ముందు రోగికి ఎంఆర్ఐ స్కాన్ నిర్వహిస్తారని చెప్పారు. ట్యూమర్ పరిమాణం, ఆకారం, స్థానంలో వచ్చిన మార్పులను గుర్తించి, దానికి అనుగుణంగా రేడియేషన్‌ను కచ్చితంగా అందించవచ్చని, తద్వారా ఆరోగ్యకరమైన కణజాలంపై ప్రభావాన్ని తగ్గించవచ్చని వివరించారు. ప్రోస్టేట్, రెక్టల్, సర్వికల్, బ్లాడర్, ఊపిరితిత్తులు, ప్యాంక్రియాస్, మెదడు ట్యూమర్ల చికిత్సలో ఈ సాంకేతికత ఉపయోగపడుతుందని తెలిపారు. ఎంపిక చేసిన కొన్ని కేసుల్లో ఐదు సెషన్లలోనే చికిత్స పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. అయితే చికిత్స వ్యవధి క్యాన్సర్ రకం, దశ, రోగి ఆరోగ్య పరిస్థితిపై ఆధా రపడి ఉంటుందని పేర్కొన్నారు.యశోదా హాస్పిటల్స్ హైటెక్ సిటీలో రెండేళ్ల క్రితం ఎంఆర్ లైనస్ సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు డాక్టర్ మణిదీప్ పెద్ది తెలిపారు. సమావేశంలో ఆంకాలజీ మేనేజర్ పత్తిపాక శ్రీకాంత్, అసిస్టెంట్ మేనేజర్ పాలకుర్తి నవీన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయాలను సాధిస్తాం

**- సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి.గోశిక కరుణాకర్**



**వార్త మిర చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 28**చౌటుప్పల్ మున్సిపాలిటీ కమిటీ సిపిఎం ఆధ్వర్యంలోభగత్ సింగ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భగత్ సింగ్ దేశ స్వాతంత్రం కోసం ప్రాణం త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి భగత్ సింగ్ అని అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి, ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులకు స్ఫూర్తినిచ్చిన పోరాట యోధుడని అన్నారు. దేశంలోని యువతలో దేశభక్తి, సామాజిక చైతన్యం, అన్యాయానికి వ్యతిరే కంగా పోరాడే స్ఫూర్తిని నింపడంలో ఆయన జీవితం నేటికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. భగత్ సింగ్ ఆశయాలు, సమానత్వం, సామాజిక న్యాయం, దోపిడి రైతు సమాజం కోసం ఆయన కలలు నీటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం. డి పాషా, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, ఉష్కాగుల శ్రీనివాస్, ఎండి ఖయ్యూం,తూర్పునూరి మల్లేశం, సప్పిడి శ్రీనివాసరెడ్డి, బొడ్డు రాజు, బొడ్డు అంజిరెడ్డి, ఆర్టీవో పాషా, యాదగిరి, అంతటి అశోక్, గౌస్ పాషా, పాల్గొనడం జరిగింది..

# గొర్రెల మార్కెట్ యార్డ్ అందుబాటులోకి తీసుకురావాలి..



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 28**

చౌటుప్పల మండల కమిటీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణిలో డి ఆర్ డి ఎ పిడి నాగిరెడ్డి కి చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో 2024లో రూర్బన్ మిషన్ ద్వారా 50 లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన గొర్రెల మార్కెట్ యార్డ్ నిర్వహణ కోసం వెంటనే నిర్వాణలోకి తీసుకురావాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఎన్నో ఏళ్ల ప్రయాసలకు ఓర్చుకొని నిర్మించిన గొర్రెల మార్కెట్ యార్డ్ నిరూపంగా ఉండడంతో గొర్రెల తాగునీటి కోసం నిర్మించిన బోరు మోటరు గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినారు అదేవిధంగా జీవాల కోసం త్రాగునీటి కోసమై నిర్మించిన నల్లాలను ధ్వంసం చేసినారు. తక్షణమే అధికారులు చర్య తీసుకుని మార్కెట్ యార్డ్ ని వినియోగంలోకి తీసుకురావాలని జిఎంపిఎస్ నాయకత్వంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ జిల్లా డైరెక్టర్ బండారు నరసింహ జీఎంపీస్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి దయ్యాల నరసింహ, నాయకులు అవిశెట్టి పాండు, పాక జహం చౌటుప్పల మండల కార్యదర్శి కొండే శ్రీశైలం .మున్సిపల్ కన్వీనర్ గుణమోని ఐలయ్య .సంఘం మండల ఉపాధ్యక్షులు గజ్జి పాండు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ లో గర్భిణులకు శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసన

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 28** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామం లోని అంగన్‌వాడీ కేంద్రం--01లో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సంప్రదాయబద్ధంగా శ్రీమంతం నిర్వహించడంతో పాటు, ఏడు నెలలు పూర్తిచేసుకున్న చిన్నారికి అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం అంగన్‌వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో పోషణ ప్రతిజ్ఞ చేయించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు మరియు తల్లులకు పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత, శిశువుల సంరక్షణపై అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన చర్యలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయి రెడ్డి, వార్డు సభ్యులు ఒరగంటి శేఖర్, సాగర్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, సెక్టర్ సూపర్‌వైజర్ అనూహ్య, అంగన్‌వాడీ టీచర్ ఎండీ సహారతో పాటు గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ఎన్నికల కమిషనర్ తక్షణమే రాజీనామా చేయాలి

## - కందుకూరులో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ




**రంగారెడ్డి, మన వార్త మిర్రర్** ఏఐసీసీ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో ఓటర్ల జాబితా సవరణ పేరిట కాంగ్రెస్ పార్టీ అనుకూల ఓట్లను తొలగిస్తున్న కేంద్ర ఎన్నికల సంఘం ఏకపక్ష విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సామ నర్సింహారెడ్డి గార్డెన్స్ నుండి అంబేడ్కర్ విగ్రహం వరకు సాగిన ఈ నిరసన ర్యాలీకి ఏఐసీసీ



కార్యదర్శి, తెలంగాణ కోఆర్డినేటర్ సచిన్ సావంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఓటర్ల జాబితాను సవరించాల్సిందిపోయి, అధికార పార్టీకి అనుకూలంగా ఈసీ ఏకపక్షంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని ఈ సందర్భంగా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, నియోజకవర్గ ఇంచార్జీ కిచెన్నగారి లక్ష్మారెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జీ భీమ్ భరత్, కాంగ్రెస్ మీడియా కమిటీ మాజీ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణ రెడ్డి, ఎల్బీ నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాంమోహన్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, నాయకులు రాచమల్ల సిద్దేశ్వర్, తీగల అనిత హరినాథ్ రెడ్డి, శేఖర్ గౌడ్, ఏనుగు జంగా రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు రాణప్రతాప్ రెడ్డి, స్థానిక సర్పంచ్ సరికొండ పాండు, అలాగే పలువురు మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల, డివిజన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మాజీ కార్పొరేటర్లు మరియు యూత్ కాంగ్రెస్, చీూఖ×, మహిళా కాంగ్రెస్ కమిటి సభ్యులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి లో పంచాయతి సెక్రెటరీల పాత్ర కీలకం

- ఇబ్బందులు ఉంటే చెప్పండి పరిష్కరిస్తా... పని చేయలేకపోతే వెళ్లిపోండి
- గ్రామాల్లో సమయాన్ని వెచ్చించి ఎంతో బాధ్యతాయుతంగా పని చేయాలి
- ఎల్ నినో నేపథ్యంలో ఇప్పటినుండి ముందుచూపుతో పనిచేస్తేనే రాబోయే ఇబ్బందులను అధిగమిస్తాం
- మల్టీ పర్పస్ వర్కర్ ల ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా
- పంచాయతీ సెక్రటరీల సమీక్ష సమావేశం లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**మునుగోడు , మన వార్త మిర్రర్** గ్రామాభివృద్ధిలో పంచాయతి సెక్రటరీలే కీలకమని వాళ్ళు బాధ్యతయుతంగా సమయం వెచ్చించి పనిచేస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, ప్రతి గ్రామంలో సెక్రెటరీ సమయపాలన పాటిస్తూ పారిశుధ్య సమస్యలు లేకుండా చేస్తేనే ప్రజలు ఎటువంటి రోగాల బారిన పడ కుండా కాపాడగలుగుతామని అన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి,సోమవారం మునుగోడు లోని క్యాంపు కారా ్యలయం లో మునుగోడు మండలం లోని 28 గ్రామాల పంచాయతి సెక్రటరీ లతో గ్రామాలలో నెలకొన్న సమస్యలు, గ్రామాల అభివృద్ధి పై సమీక్ష సమా వేశం నిర్వహించారు.ఈ సమావేశం లో ఆయా గ్రామాల్లో పారిశుద్ధం, త్రాగు నీరు, వీధి దీపాల నిర్వహణ,వీధులను శుభ్రం చేయడం, చెత్త సేకరణ, డంపి ంగ్ యార్డ్ కు సంబందించిన విషయాల పై కూలంకషంగా చర్చించారు...



గ్రామాలలో పారిశుద్ధాన్ని మెరుగుపరచడానికి కావలసిన డ్రైనేజీ సిస్టం అభివృద్ధి చేయడానికి, త్రాగునీటి సమస్యలు అధిగమించడానికి చేయాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన అంచనాలు రూపొందించాలని ఆదేశించారు.సెక్రటరీల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని మెరుగ్గా పని చేసే సెక్రటరీలు మాత్రమే ఇక్కడ పనిచేయాలని, మెరుగ్గా పని చేయకపోతే గ్రామాలలో అభివృద్ధి కుంటుపడుతుందని అటువంటివారు వెళ్ళిపోవచ్చని సుతి మెత్తగా హెచ్చరించారు.. పనితీరు మెరుగు పరుచుకోవాలని ప్రతి నెలా పంచాయతీ సెక్రటరీ ల పనితీరు పై నివేదిక తెప్పించుకుంటానని వారి పనితీరును బట్టే గ్రామాల అభివృద్ధి ఆదారపడి ఉంటుందన్నారు.ఎల్ నినో పరిస్థితుల వల్ల రాబోయే కాలంలో గడ్డు పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని... ఇప్పటినుండే ముందుచూపుతో పనిచేస్తేనే రాబోయే ఇబ్బందులను అధిగమిస్తామని అన్నారు..వచ్చే వేసవి లో త్రాగునీరు ఇబ్బందులు రాకుండా చూడడానికి కావాల్సిన ప్రణాళికలు రెడీ చేయాలన్నారు.గ్రామ పంచాయతీ లలో మల్టీ పర్పస్ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నిస్తామని అన్నారు.ఈ సమీక్షా సమావేశం లో మునుగోడు ఎంపిడివో, ఎమ్మార్వో, ఎంపివో, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రెటరీ లు, మండల ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల పారదర్శకంగా జరిగితే కాంగ్రెస్‌కే అధికారం : మంత్రి పొంగులేటి

- రాహుల్ గాంధీ మాటలు నిజమని తేలింది
- సీఈవో జ్ఞానేష్‌కుమార్ ను అరెస్ట్ చేయాలి

**హైదరాబాద్ మిర్రర్, మన వార్త మిర్రర్ , సెప్టెంబర్ 28:**
రాజ్యంగ బద్దంగా, పారదర్శకంగా, దేశ పౌరుల ఓటు తొలగింపు లేకుండా న్యాయంగా ఇప్పుటికిప్పుడు ఎన్నికలు జరిపితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం బీజేపి ఓటు చోరి విధానాన్ని ఎండగడుతూ చేపట్టిన నిరసన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. బీజేపి మూడు సార్లు అధికారంలోకి వచ్చింది ప్రజల మద్దతుతో కాదు, ఓట్లు దొంగలించి మాత్రమే.. అది ఈ రోజుతో బయటపడిందన్నారు. కేంద్ర ఎలక్షన్ కమీషన్ ని బీజేపి పార్టీకి అన ుకూలంగా వాడుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, రెండు సార్లు అధికారంలోకి వచ్చారని సీఈవో జ్ఞానేష్‌కుమార్ చర్యల ద్వారా దేశప్రజలందరికి స్పష్టంగా తెలిసి పోయిందన్నారు. సర్ ప్రక్రియలో కుట్ర ఉందని మొదటి నుండి రాహుల్ గాంధీ చెబుతున్నారని, బీజేపి దుర్మార్గపు ఆలోచనను దేశ ప్రజలకు చెప్పడానికి ప్రయత్నించిన నిజం ఇప్పుడు అందరికీ తెలిసిందని వివరించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో కక్ష్యపూరితంగా ఓట్ల తొలగింపుకు వ్యవహరించారని. దానికి ఉదహరణ ప్రతిపక్షాలు బలంగా ఉన్న ప్రా ంతాలలో డిజిటల్ ఫారమ్‌లు, నకిలీ లాగిన్‌ల ద్వారా లక్షలాది మంది అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించారని ఆరోపించారు. భారీ “ఓటు చోరీ” కుట్ర వెనుక ఉన్నవారిని కాపాడుతూ, అధికార బీజేపీ ప్రయోజనాల కోసం జ్ఞానేశ్




కుమార్ పనిచేస్తున్నారని విమర్శించారు. . దేశ వ్యాప్తంగా నిరసనలు వెల్లవెత్తుతున్న నేపథ్యంలో ఇప్పటికైనా ప్రజాస్వామ్యం మీద ఏమాత్రం గౌరవమున్న, బీజేపి కేంద్ర ప్రభుత్వం సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ని , బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని మంత్రి పొంగులేటి డిమాండ్ చేశారు.కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు,ఖర్గే ,అగ్రనాయకులు శ్రీమతి సోనియాగాంధీ ,రాహుల్ గాంధీ ,ప్రియాంగా గాం ధీ పార్లమెంటులో చెప్పిన విధంగా దేశ ప్రజల మీద విశ్వాసం ఉన్నా కేంద్రంలో ఉన్న బీజేపి పార్టీ దీనికి బాధ్యతగా వ్యవహరించి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి రాజ్యంగ విలులను కాపాడాలని మంత్రి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్లకార్డులు, బ్యానర్లతో ఎన్నికల సంఘ ప్రధాన అధికారికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# బ్లాస్టింగ్‌తో ఇళ్లు బీటలు.. దుమ్ము, ధూళితో ప్రజలకు అవస్థలు

- మాదరం స్టోన్ క్రషర్ల పై కలెక్టర్‌కు గ్రామస్థుల ఫిర్యాదు
- నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్





**సంగారెడ్డి,మన వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 28**: జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామ సమీపంలో సర్వే నంబర్ 210లో నిర్వహిస్తున్న రాక్సాండ్ ఎఎఎ స్టోన్ క్రషర్లపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. క్రషర్ యూనిట్లు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయని ఆరోపిస్తూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామస్థుల వివరాల ప్రకారం.. క్రషర్ యూనిట్లలో రాత్రింబవళ్లు బ్లాస్టింగ్, రాళ్లను క్రషింగ్ చేయడం వల్ల భారీగా దుమ్ము, ధూళి వెలువడుతోందని తెలిపారు. దీంతో గ్రామంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా బ్లాస్టింగ్ కారణంగా ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయని, పెద్ద శబ్దాలు, ప్రకంపనలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. క్రషర్ల నుంచి వెలువడుతున్న దుమ్ము, ధూళి పరిసర ప్రాంతాల్లోని పంట పొలాలపై పడటంతో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు వాపోతున్నారు. వ్యవసాయ భూములపై దుమ్ము పేరుకుపోవడంతో పంటల దిగుబడిపై ప్రభావం పడుతోందని తెలిపారు. రహదారులపై క్రషర్ వాహనాల రాకపోకలతో కూడా దుమ్ము విపరీతంగా లేస్తోందని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదేవిధంగా రాయల్టీ పేరుతో అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగిస్తున్నారనే ఆరోపణలు కూడా గ్రామస్థులు చేశారు. క్రషర్ యూనిట్ల నిర్వహణ, బ్లాస్టింగ్, రాయల్టీ చెల్లింపులు తదితర అంశాలపై సంబంధిత అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్నట్లు తేలితే సంబంధిత క్రషర్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బ్లాస్టింగ్ వల్ల ఇళ్లకు జరిగిన నష్టాన్ని పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని గ్రామస్థులు కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని కోరారు.

# ఎన్నికల ప్రధాన అధికారి రాజీనామా చేయాలి: ఉప ముఖ్యమంత్రి భట్టి

- ఎన్నికల కార్యాలయం వద్ద కాంగ్రెస్ నేతల ధర్నా



**మన వార్త మిర్రర్ , హైదరాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 28:**
భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ తో టీపీసీసీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీని సోమ వారం నాడు కాంగ్రెస్ పార్టీ చేపట్టింది, ఇందిరా గాంధీ విగ్రహం నుండి ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు కొనసాగిన నిరసన ర్యాలీ ,ఈ ర్యాలీ లో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అజారుద్దీన్ , ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు , ఎంపీలు ,ఇతర ముఖ్య నేతలతో పాటు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎన్నికల సంఘం కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు, తక్షణమే ఎన్నికల కమిషనార్ ను తొలగించాలని డిమాండ్ చేయడం తో పాటు ఆయనను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు,అనంతరం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు,

